క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

అమ్రాబాద్: మండల కేంద్రంలో ఉన్న డిగ్రీ కళాశాలలో ఒక అధ్యాపక పోస్ట్ ఖాళీగా ఉందని కామర్స్ సబ్జెక్ట్ బోధించేవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తి ఉన్నవారు ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పీహెచ్‌డీ చేసిన జనరల్ వారికి 55 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు. నెట్, టెట్, స్లేట్, పీహెచ్‌డీ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు.

తహసీల్దార్‌కు వినతి

పెద్దకొత్తపల్లి: రేషన్ డీలర్లకు పెండింగ్‌లో కమీషన్‌ను విడుదల చేయాలని కోరుతూ మండల డీలర్ల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు కన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఏప్రిల్ నెల నుంచి ఆగస్టు వరకు ఐదు నెలల కమీషన్ ఇవ్వలేదన్నారు. డీలర్లకు ఇచ్చే కమీషన్ పాత పద్ధతిలోనే అందించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింహామూర్తి, రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

అమ్రాబాద్: మండల కేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సోమవారం అమ్రాబాద్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన కరపత్రాలను పాలమూరు జిల్లా అధ్యయన వేదిక జిల్లా నాయకుడు లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రసాగర్ నుంచి అమ్రాబాద్, పదర మండలాలకు సాగునీరు అందించే అమ్రాబాద్ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాసరయ్య, బాలకిష్టయ్య, బాలబద్రి, బాలయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్ర ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన 160 మంది విద్యార్థులకు సోమవారం కల్వకుర్తి ఆవోపా అధ్యక్షుడు పాపిశెట్టి సతీష్ గుప్తా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, కందికొండ శ్రీనివాస్, వీరబొమ్ము రమేష్, శోభన్ బాబు, వెంకటేశ్వర్లు, నరసింహులు గుప్త పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ

చారకొండ: సస్యరక్షణ చర్యలతో తెగుళ్లను నివారించవచ్చని ఏఈఓ వంశీ అన్నారు. సోమవారం మండలంలోని చారకొండ, తుర్కలపల్లి శివారులో పత్తి పంటలను ఆయన పరిశీలించారు. వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా కోట కిషోర్



అచ్చంపేట రూరల్: పట్టణంలోని భక్త మార్కండేయ పద్మశాలి కమ్యూనిటీ హాలులో సోమవారం పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోట కిషోర్, ప్రధాన కార్యదర్శిగా పులిజాల రమేష్, కోశాధికారిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా యాదగిరి, సత్యనారాయణ, కార్యదర్శులుగా మల్లికార్జున్, రమేష్, సభ్యులుగా రాజు, పర్వతాలు, శ్రీనివాసులు, సైదులు, వెంకట్, శేఖర్, సాయిబాబు, మహేష్, రవి, మహేష్‌లు ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణస్వీకారం చేశారు. నాయకులు దశరథం, శ్రీనివాసులు, పర్వతాలు, నర్సింహ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో సవరణలు

పెద్దకొత్తపల్లి: మండలానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎల్ 3 జాబితా నుంచి నుంచి ఎల్ వన్‌కు మార్చుతునట్లు ఎంపీడీఓ నాగేందర్ తెలిపారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల కు 640 ఇళ్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఎల్ 3 నుంచి మొత్తం 110 ఇళ్లను ఎల్ వన్‌కు మార్చి సవరణ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కల్వకోలు 65, చెన్నపురావుపల్లి 25 ఇళ్లు మంజూరయ్యాయని గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల కమిటీ నేటికి లబ్ధిదారుల లిస్టు ఇవ్వలేదని పేర్కొన్నారు. త్వరగా అందించాలని కోరారు.

బీపీ మండల్ జయంతి



బిజినేపల్లి: మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో సోమవారం బీపీ మండల్ జయంతిని బీసీ సంఘం మండల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు అంతటి రాజేందర్‌గౌడు, సత్యశీలాసాగర్, గంగనమోని శివ, అల్లూరి, వంగ రామన్‌గౌడు, నరేందర్‌గౌడు, బీసం గోపాల్, అనిల్‌కుమార్‌గౌడు, నక్క పర్వతాలు, అబ్బ కరుణాకర్, శంకర్‌గౌడు, శ్రీనివాసులు, మంగంపేట శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

యువ వికాసం అమలయ్యేనా?

- రుణాల కోసం ఎదురుచూపులు
- నిరుద్యోగులకు తప్పని నిరీక్షణ



ఇంటర్వ్యూల కోసం నిల్చున్న నిరుద్యోగులు(ఫైల్)

తాడూరు: నిరుద్యోగులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంగా నిరుద్యోగులకు రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయం తీసుకుంది. పలు యూనిట్లను గుర్తించి అర్హులైన వారికి రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. నకలు పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందించారు. ఈ మేరకు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు కూడా నిర్వహించిన అర్హులైన ఎంపిక చేశారు. ఇంటర్వ్యూలు మే నెలలో ముగిసినా ఇప్పటివరకు ఎంపికైన వారికి రుణాలు మంజూరు చేయలేదు.

దరఖాస్తుదారులు ఎదురుచూపులు

రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మూడు నెలల కిందట అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాని రుణాలు అందించడంలో నిర్లక్ష్యం వహించడంతో నిరుద్యోగులు రుణాల మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ఆవర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలు ఇస్తారని ప్రభుత్వం ఊరించినా ఇప్పటివరకు ఆ ఊసేలేదు. ఎప్పుడు ఇస్తారో తెలియని దుస్థితి నెలకొంది. అధికారుల నుంచి స్పష్టత కురువైంది. దీంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత నిరాశకు గురవుతున్నారు. మొదటి విడతలో రూ.50 వేల నుంచి రూ.1.50 వరకు ఇస్తారని ప్రచారం జరిగినా కనీసం వారికి కూడా రుణాలు అందలేదు.

మండలంలో ఇలా..

మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు గారు 1961 మంది రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్నారు. మండలానికి సంబంధించి 4 బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్నారు. తాడూరు, ఆవంచ, పోతిరెడ్డిపల్లి, టీజీజీవీబీ, ఎస్‌బీఐ నాగర్‌కర్నూల్, ఐతోలు బ్యాంకుల పరిధిలో యువకులు దరఖాస్తులు చేసుకున్నారు.



ఇంటర్వ్యూలో పాల్గొన్న దరఖాస్తుదారులు(ఫైల్)

రుణాలు మంజూరు చేయాలి



రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకున్న వారందరికి రుణాలు మంజూరు చేయాలి. ఇంటర్వ్యూలు ముగిసి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రుణాలు అందలేదు. అర్హులైన వారిని అధికారులు గుర్తించారు. కాని రుణాలు మంజూరులో జాప్యం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటను రుణాలు మంజూరు చేసిన ఆదుకోవాలి.

– బాలస్వామి, అల్లాపూర్

హామీని నిలబెట్టుకోవాలి



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. జూన్ నెలలో లబ్ధిదారులకు రుణాలు ఇస్తారని ఆశతో ఎదురుచూశాం. కాని ఇప్పటి వరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలి.

– సురేష్, నిరుద్యోగి, తాడూరు

ఆదేశాలు రాలేదు



రాజీవ్ యువ వికాసం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించి 1961 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఆదేశాల వచ్చిన వెంటనే అర్హులైన వారికి రుణాలు అందిస్తాం. యూనిట్ల ఏర్పాటులో అవగాహన కల్పిస్తాం.

– ఆంజనేయులు, ఎంపీడీఓ,

కలెక్టర్‌కు ఫిర్యాదు

కందనూలు: బిజినేపల్లి మండలం పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించిన భూమిని అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలని పాలెం గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ భూమిపై 13 సంవత్సరాల కిందట అప్పటి కలెక్టర్ పురుషోత్తంరెడ్డికి ఫిర్యాదు చేయగా విచారణ చేసి ఆ భూమి ప్రభుత్వ పాఠశాలకు సంబంధించినదని నిర్ధారించారని తెలిపారు. ఇప్పుడు కొందరు వ్యక్తులు రాజకీయ నాయకుల అండదండలతో మళ్లీ ఆ భూమిని కాజేసి ఇతరులకు అమ్ముతున్నారని వివరించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు.

వాటర్ ఫిల్టర్ వితరణ

పెద్దకొత్తపల్లి: దేవునితిర్మలాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలకు సీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వాటర్ ఫిల్టర్‌ను ఆ సంస్థ కో ఆర్డినేటర్ అనితారెడ్డి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించేందుకే వాటర్ పిల్టర్‌ను అందజేసినట్లు పేర్కొన్నారు. దాతను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం, మాజీ ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, హెచ్‌ఎం రాజయ్య, ఆంజనేయులు, దేవేందర్, స్వామి పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలని ధర్నా

కోడేరు: మండలంలోని తీగలపల్లిలో జరుగుతున్న పాలమూరు, రంగారెడ్డి పోత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ కొంత మంది రైతులకు మాత్రమే పరిహారం ఇచ్చారని మరికొంత మందికి పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ విజయ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో ఎండీ మాలిక్, శేషయ్య, రాముడు, మంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంపై అవగాహన

బిజినేపల్లి: పత్తిలో పంటలో నానో యూరియా వాడకంపై మండల వ్యవసాయశాఖ అధికారి కమల్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని నందివడ్డెమాన్‌లో రైతులతో కలిసి నానో యూరియా వాడకంతో కలిగే లాభాలను వివరించారు. ఆయన వెంట ఏఈఓ, రైతులు ఉన్నారు.

ప్రజాసేవకే అంకితమవుతా

కల్వకుర్తి రూరల్/వెల్దండ: నిరంతరం ప్రజాసేవకే అంకితం అవుతానని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం కల్వకుర్తి, వెల్దండలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేకును కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. వెల్దండలో బాణాసంచా కాల్చారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, శ్రీశైలం, మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, సింగం విజయ్ గౌడ్, బావండ్ల మధు, సూర్య ప్రకాష్ రావు, జంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాగునీటి సమస్య రాకుండా చర్యలు



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట: తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటునట్లు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం బీఆర్ అంబేడ్కర్ క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లయ్ అధికారులు పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఇంద్రానగర్‌లో పాఠశాల ప్రారంభం

పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీకి మంజూరైన నూతన ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకష్ణ ప్రారంభించారు. డీఈఓ రమేష్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ అప్ప శివ, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఖాదర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, తిరుపతయ్య గౌడ్,రాఘవులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

సంక్షిప్తంగా

డీజేలకు అనుమతులు లేదు

కల్వకుర్తి టౌన్: వినాయకచవితి నవరాత్రులకు డీజే ఏర్పాటుకు అనుమతి లేదని సీఐ నాగార్జున పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో డీజేల నిర్వాహకులతో సమావేశం అయ్యి కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు మాధవరెడ్డి, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, డీజేల నిర్వాహకులు పాల్గొన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

లింగాల: వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని అచ్చంపేట సీఐ నాగరాజు నిర్వాహకులకు సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడు అధ్యక్షతన నిర్వాహకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని కోరారు. ఏఎస్ఐ శ్రీనివాసులు, పలు పార్టీల నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా

తెలకపల్లి: అనుమతి తీసుకున్న మండపాలకు మాత్రమే ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ఏఈ వంతన్ తేజ్ అన్నారు. నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. తెలకపల్లి, నడిగడ్డ సబ్‌స్టేషన్ లో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

కోడేరు: మండలంలోని రేకులపల్లి తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాస్కర్‌నాయక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సురవరం ఆశయాలు సాధిద్దాం

తాడూరు: సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయాలు సాధిద్దామని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, స్వామి, సురేష్, కుర్మయ్య, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మకు బోనాలు



కొల్లాపూర్ రూరల్: మండలంలోని చుకాయిపల్లిలో సోమవారం పోచమ్మకు బోనాలు సమర్పించారు. అమ్మవారికి కోళ్లు, పొటేళ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంచె ఐలయ్యను కలిసిన టెలికాం బోర్డు సభ్యులు

తిమ్మాజిపేట: కాంగ్రెస్ ఆల్ ఇండియా బీసీ మేధావుల ఫోరం జాతీయ సభ్యులు ప్రొఫెసర్ కంచె ఐలయ్యను సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర టెలికాం బోర్డు సభ్యులు శ్రీనివాస్ బహదూర్, బీసీ వెల్ఫేర్ సంఘం నాయకుడు నాగరాజు కలిశారు. సామాజిక న్యాయం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు తదితర అంశాలపై చర్చించారు.

ఆర్థికసాయం అందజేత

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన శ్రీశైలమ్మ భర్త రాజు అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందాడు. 2008–09 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు చందాలు వేసుకొని రూ.27వేలను సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు.

లారీని ఢీకొట్టిన ఆటో

అచ్చంపేట రూరల్: పట్టణంలోని శివసాయినగర్ కాలనీ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనకాల నుంచి ఓ ఆటో ఢీ కొట్టడంతో అందులో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివసాయినగర్ కాలనీ సమీపంలో రోడ్డుపైనే లారీని నిలిపాడు. గమనించని ఆటో డ్రైవర్ లారీని వెనకాల నుంచి బలంగా ఢీకొట్టాడు. దీంతో ఆటోలో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

క్రీడా పాంగణంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణం సరికాదు

కొల్లాపూర్: పెంట్లవెల్లి మండలం ఎంగంపల్లి తండాలో క్రీడా ప్రాంగణంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణం సరికాదని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవని కుమార్‌మాదిగ అన్నారు. సోమవారం ఆయన కొల్లాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసిన స్థలంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారని, దీంతో గ్రామంలోని యువతకు, విద్యార్థులకు క్రీడలు ఆడుకునేందుకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. అధికారులు వన నిర్మాణం విషయంపై పునరాలోచించాలని కోరారు.

సత్యాగ్రహ దీక్షకు మద్దతు



చారకొండ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరాపార్కులో చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ సంఘీభావం తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఆయన వెంట నాగర్‌కర్నూల్ రూరల్: హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ఆర్ కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్‌కర్నూల్ నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్, నాయకులు మల్లేష్‌గౌడ్, అరవిందచారి, పబ్బతి శ్రీనివాసులు, సుధాకర్‌గౌడ్, నిరంజన్ యాదవ్, జిల్లా నాయకులు తిరుపతయ్య, బాలపీరు, అనిల్ మౌలానా తదితరులు పాల్గొన్నారు. రామస్వామి, నిరంజన్ ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్

కల్వకుర్తి టౌన్: పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి గణపతులను పూజిద్దామని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించుకుందాం

మన్ననూర్: పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని ఉమామహేశ్వర ఆలయ పాలక మండలి సభ్యురాలు సంబు శోభ వెంకటరమణ కోరారు. సోమవారం ఇంటింటికి తిరుగుతూ 25 మట్టి వినాయకులను ఉచితంగా అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రంగు రంగుల విగ్రహాలు పర్యావరణానికి తీవ్ర ముప్పు కలుగుతుందన్నారు. ఆ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే జల జీవులు నశించిపోతాయన్నారు. సహజమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలతో ఎలాంటి ప్రమాదం ఉండదని వివరించారు. వచ్చే నెల 7వ తేదీన చంద్రగ్రహణం ఉన్నందున సెప్టెంబర్ 5వ తేదీలోపు గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకోవాలని భక్తులకు సూచించారు. కార్యక్రమంలో మహిళలు పద్మజా, సుమతి, అనిత, పార్వతమ్మ, సంగీత పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవీ సేవా ట్రస్ట్ తోపాటు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ట్రస్టు అధ్యక్షుడు మనోహర్, ప్రభాకర్, ప్రసాద్, శేఖర్, డాక్టర్ శీను తదితరులతోపాటు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న మండపాలు

కల్వకుర్తి రూరల్: మండలంలోని అన్ని గ్రామాలతోపాటు పట్టణంలో వినాయక మండపాలు సిద్ధమవుతున్నాయి. గణపతి ప్రతిష్ఠకు పట్టణంలోని పలు కాలనీలలో మండపాలను నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. వినాయక చవితి పురస్కరించుకొని నిర్వాహకులు పనుల్లో నిమగ్నమయ్యారు. మండపాలను అందంగా తీర్చిదిద్దారు. పట్టణంలో భారీ విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు గణపతులను కొనుగోలు చేసి తరలిస్తున్నారు.



వెంకటరమణ ఆస్పత్రి ఎదుట మండపం

ప్రాణరక్షణలో రెస్క్యూబోట్లు కీలకం



రెస్క్యూ బోట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్

నాగర్‌కర్నూల్ క్రైం: భారీ వర్షాల సమయంలో ఎవరైనా గల్లంతైతే వారిని కనుగొనేందుకు రెస్క్యూ బోట్లు సహాయపడతాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ పట్టణ పరిధిలోని కేసరి సముద్రం చెరువులో ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిస్క్యూ బోటును ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడం వరదలు, పడవ ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో రెస్క్యూ బోట్లు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి ఉపయోగపడతాయన్నారు. రెస్క్యూబోట్లలో ప్రథమ చికిత్స కోసం వైద్య పరికరాలు, అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఆపద సమయంలో మెరుగైన సేవలు వినియోగించుకునేందుకు కేసరి సముద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోటును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ జగన్, రాఘవరావు, ఆర్ఎస్సైలు గౌస్‌పాషా, శివాజీ, ప్రశాంత్ ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



మొల్గర వద్ద దుందుభీ వాగులో దెబ్బతిన్న కాజ్‌వే రోడ్డును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ఉప్పునుంతల: ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని బీజేపీ రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ విమర్శించారు. సోమవారం మండలంలోని గ్రామాల్లో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, ఇతర సమస్యలను స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ దుందుభీ వాగులో, చిలుకల వాగు వద్ద హైలెవల్ బ్రిడ్జీల నిర్మాణాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ మండల నాయకుల సురేందర్‌రెడ్డి, మొగిలి చందు, అంజి, సాయిబాబు యాదవ్, శివశంకర్, పుల్లయ్య, రేణయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

లింగాల: గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు మాట్లాడుతూ రైతులకు యూరియాను సకాలంలో అందజేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీజేపీ మండల గువ్వని నవీన్, నాయకులు అఖిల్‌రెడ్డి, విష్ణు, సైదులు యాదవ్, శ్రీనివాసులు, సాయిసాగర్, హేమంత్, శంకర్, మహేష్, రాములు, శ్రీశైలం, చందు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఎరువులు విక్రయించొద్దు



కొల్లాపూర్: అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ ఏడీఏ చిన్నహుస్సేన్‌యాదవ్ ఫర్టిలైజర్ దుకాణదారులను హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని రైతు వేదిక భవనంలో ఫర్టిలైజర్ డీలర్లతో ఆయన సమావేశం అయ్యారు. నానో యూరియా వినియోగం, దానివల్ల కలిగే ప్రయోజనాల గూర్చి వారికి వివరించారు. సమావేశంలో ఏఈలు వికాస్, శిరీష, నాగజ్యోతి తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్: నకిలీ ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏఓ రాజు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని నాగార్జున ఫర్టిలైజర్స్ దుకాణ యజమాని నకిలీ ఎరువులు విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో ఈ మేరకు దుకాణాన్ని ఏఓ సందర్శించి తనిఖీ చేశారు. ఎరువులను పరిశీలించి ఎరువుల శాంపిల్స్‌ను సేకరించారు. పరీక్షల అనంతరం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా రవినాయక్

అచ్చంపేట రూరల్: తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల నిర్వహించిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్ సమక్షంలో అచ్చంపేట ప్రాంతానికి చెందిన రవినాయక్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా దేశ్యానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్(కొల్లాపూర్), ఉపాధ్యక్షుడిగా శంకర్‌నాయక్, రాజగోపాల్, శివ ప్రచండ, లక్పతి నాయక్, సహాయ కార్యదర్శులుగా దశరథంనాయక్, మల్లేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

యూరియా అందించాలని బీజేపీ నాయకుల ధర్నా

కల్వకుర్తి రూరల్: రైతులకు యూరియా అందించాలని సోమవారం బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. సోమవారం యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు బీజేపీ మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా యూరియా కొరత ఏర్పడిందన్నారు. సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తానని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ ఇబ్రహీంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నరేష్ గౌడ్, మొగిలి దుర్గాప్రసాద్, బండేల రామచంద్ర రెడ్డి, బోడ నరసింహ, బాబీ దేవ్, కిష్టారెడ్డి, సురేందర్ గౌడ్, రహమతుల్లా, శ్యాంసుందర్, గంగాధర్ చారి, శ్రీశైలం, శ్రీను ముదిరాజ్, నాప శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



లింగాల: మండలంలోని రాంపూర్, వల్లభాపూర్, మానాజీపేట పాఠశాలలను సోమవారం ఎంఈఓ బషీర్ అహ్మద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏఓ

తెలకపల్లి: మండలంలోని కారువంగలో సేంద్రియ ఎరువులతో మిర్చిపంటను లావణ్య, రమణారెడ్డిల సాగుచేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏఓ నర్మద, ఏఈఓ విజయ్‌కుమార్‌లు పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.